ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 19, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## దసరాకు 7,754 ప్రత్యేక బస్సులు

బతుకమ్మ సందర్భంగా
ఈ నెల 20 నుంచే ప్రారంభం

అక్టోబర్ 2 వరకు
హైదరాబాద్ నుంచి స్పెషల్ సర్వీసులు

ప్రజలను క్షేమంగా గమ్యస్థానాలకు
చేరుస్తాం: ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్: బతుకమ్మ, దసరా పండుగల సంద ర్భంగా ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్త కుండా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) చర్యలు చేపట్టింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 7,754 స్పెషల్ బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. వీటిలో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనుంది. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 27 నుంచే చాలామంది సొంతూళ్లకు వెళ్లే అవకాశం ఉండటంతో

(మిగతా 2వ పేజీలో)

# ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు కొత్తగా ప్రీ ఫీజబిలిటీ రిపోర్టు

**రీ ఇంజనీరింగ్‌లో తొలగించిన 9 ప్యాకేజీల పనుల పునరుద్ధరణకు కసరత్తు**

9 ప్యాకేజీల అంచనాలు సవరిస్తే వ్యయం ఈ మేరకు పెరిగే అవకాశం

మొత్తం పనులను 3 విభాగాలుగా చేసి పీఎఫ్ఆర్‌లో ప్రతిపాదనలు!


తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బరాజ్.. 80 టీఎంసీల తరలింపు లక్ష్యం

ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు



హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనాలు సవరిస్తూ కొత్త ప్రీ ఫీజబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్) సిద్ధమవుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగమైన 1, 2, 3, 4, 5, 23, 24, 25, 26 ప్యాకేజీల పనులను మళ్లీ పునరుద్ధరించడానికి ప్రీ ఫీజబిలిటీ నివేదికను సిద్ధం చేయాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కసరత్తు ప్రారంభించిన అధికారులు..పెరిగిన ధరల ప్రకారం ఈ 9 ప్యాకేజీల పనుల అంచనాలను సవరిస్తే, ప్రాజెక్టు వ్యయం ఐదారు రెట్లు పెరిగి రూ.35 వేల కోట్లకు చేరే అవకాశం ఉందనే ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలిసింది. మూడు కాంపొనెంట్లుగా విభజన: ఈ 9 ప్యాకేజీల పనులను మూడు విభాగాలుగా పీఎఫ్ఆర్‌లో ప్రతిపాదిస్తున్నట్టు సమాచారం. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం, బరాజ్ నుంచి గ్రావిటీ ద్వారా 20 టీఎంసీలను ఆదిలాబాద్ జిల్లాకు తరలించి 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కొండపోచమ్మసాగర్ నుంచి రంగారెడ్డి జిల్లాలో 2.47 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేసేందుకు కాల్వలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పనులను

(మిగతా 2వ పేజీలో)



## ఒకేసారి 404 కేసుల విచారణా?

ఆర్టీఐ కమిషన్
తీరును తప్పుబట్టిన హైకోర్టు




## విశాఖలో హైదరాబాద్ విమానం అత్యవసర ల్యాండింగ్

# టీచర్లకు బ్రిటన్ శిక్షణ



హైదరాబాద్ : విద్యా, సాంకేతిక రంగాల్లో తెలంగాణకు మరింత సహకారం అందించడంతో పాటు రాష్ట్రానికి చెందిన మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చేందుకు భారత్‌లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామరూన్ అంగీకరించారు. గురువారం జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామరూన్ భేటీ అయ్యారు. ఈ భేటీలో బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిటన్ వర్సిటీల్లో చదివే తెలంగాణ విద్యార్థుల గురించి ముఖ్యమంత్రి వారితో చర్చించారు. రాష్ట్రంలో తీసుకురాబోతున్న నూతన విద్యా విధానం డ్రాఫ్ట్ గురించి సిఎం వారికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు బ్రిటిష్ హై కమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. యూకేలో చదువుతున్న తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం యూకే యూనివర్సిటీలు హైదరాబాద్ లో కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని సిఎం వారిని కోరారు. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటన్ కంపెనీలు భాగస్వాములు కావాలని, బిసిసి, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీలో పెట్టుబడులకు ముందుకు రావాలని సిఎం పిలుపునిచ్చారు. సిఎం విజ్ఞప్తులపై బ్రిటిషన్ హై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ–, యూకేల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## ఓటు చోరులకు సిఇసి అండ

న్యూఢిల్లీ: ఓట్ల దొంగతనం ఆరోపణలు చేస్తూ వచ్చిన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ గురువారం నాడు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఓట్ల చోరీలో పాల్గొంటున్న వారని రక్షించేందుకు యత్నిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేవారికి అండగా నిలుస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సేకరించిన డేటాను ప్రస్తావిస్తూ, కాం గ్రెస్‌కి చెందిన ఓటర్లనే లక్ష్యంగా చేసుకుని ఓ క్రమ పద్ధతిలో వారి పేర్లను తొలగిస్తున్నారని రాహుల్ విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటు దొంగలను రక్షించడం మాని, ఓటర్ల తొలగింపుపై

(మిగతా 2వ పేజీలో)

# ఉక్కపోత.. కుండపోత

ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడి ప్రతాపం

సాయంత్రం 4 తర్వాత భారీ వర్షం

హైదరాబాద్‌లో భారీ ట్రాఫిక్‌జామ్.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు



హైదరాబాద్: భాగ్యనగరంలో ఒకేరోజు మిశ్రమ వాతావరణం కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడు ప్రతాపం చూపగా.... ఆ తర్వాత ఒకేసారి ఆకాశం మేఘావృతమై వరుణ దేవుడు విశ్వరూపం ప్రదర్శించాడు. భారీ వర్షానికి హైదరాబాద్ అతలాకుతలమైంది. గురువారం గంటన్నర పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర జీవనం కకావికలమైంది. ఆకాశానికి చిల్లు పడినట్లు

(మిగతా 2వ పేజీలో)



## అమెరికాలో మహబూబ్‌నగర్‌వాసి మృతి

పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రమాదవశాత్తు బులెట్ తగిలి మొహమ్మద్ నిజాముద్దీన్(29) అనే విద్యార్థి మృతి

## ఉత్తరాఖండ్‌లో వరద బీభత్సం

::: పలు గ్రామాలు జలమయం



# యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో యోధనమన అనే అంశంలో సైనిక ప్రణామం కార్యక్రమం

**ఇండియన్ ఆర్మీ యువతకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుంది వాటిని సద్వినియోగపరచుకోవాలి**

**ఆర్మీ జవాన్ బాకారం సంతోష్ సాగర్**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ (డి ఎల్ ఎస్ ఎన్) శ్రీ వెంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన లోని యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో యోధనమన అనే అంశం లో భాగంగా సైనిక ప్రణామం అనే కార్యక్రమం దిల్సుఖ్నగర్లోని శ్రీ వెంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాలలోనిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన భారత ఆర్మీ సైనికుడు బాకారం సంతోష్ గారిని కార్యక్రమానికి అతిథిగా ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు వారికి గౌరవ వందనం చేసి వారిని శాలువాతో సత్కరించి ఒక పుస్తకం బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భాకారం సంతోష్ సాగర్ ఇండియా ఆర్మీ లో వారి 17 సంవత్సరాల సర్వీస్ గురించి మాట్లాడుతూ తను పనిచేసిన క్లిష్టమైన ఏరియాలు అయిన జమ్మూ కశ్మీర్, లడక్ మరియు అస్సాం రాష్ట్రాల లో వారు అనుభవించిన జ్ఞాపకాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే ఇండియా ఆర్మీ లో పని చేయడం ఎంతో గౌరవంతో కూడుకున్నదని అలాగే యువత కు ఇండియన్ ఆర్మీ ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని వినియోగించుకోవాలనివి కోరారు

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేయడం నేర్చుకోవాలి: డాక్టర్ మహేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా కరీంనగర్ నగునూర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ అనస్తీషియా నిపుణులు డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... "సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని, అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యం నేర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. శిక్షణార్థులకు సిపీఆర్ పద్ధతి ప్రదర్శన చేశారు. మానికిన్ సహాయంతో ఛాతీపై ఒత్తిడి చేయడం, శ్వాసనాళాలను సక్రమంగా క్లియర్ చేయడం, మౌత్-టు-మౌత్ రెస్క్యూ బ్రీతింగ్ వంటి ముఖ్యమైన దశలను ప్రత్యక్షంగా వివరించారు. పాల్గొన్న యువతకు స్వయంగా ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు.సిపీఆర్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన ప్రాథమిక ఆరోగ్య



జాగ్రత్తలు,సాధారణ గాయాల సమయంలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, రక్తస్రావం ఆపే పద్ధతుల గురించి కూడా ఆయన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యం,ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర సమాజానికి అత్యంత అవసరమని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి,ప్రతినిధులు రఘుపతి, శ్యామల, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రిన్సిపల్ మహేష్, శిక్షకులు ప్రమోద్, నాగేంధర్, చిరంజీవి, కృష్ణవేణి, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకేసారి 404 కేసుల విచారణా?

**::: ఆర్టీఐ కమిషన్ తీరును తప్పుబట్టిన హైకోర్టు**

హైదరాబాద్: ఒకేసారి 404 కేసులు ఎలా విచారణ చేస్తారని.. ఏఏ కేసులు విచారణ చేస్తున్నారో తెలియజేయాలి కదా అని సమాచార హక్కు కమిషన్ తీరును హైకోర్టు తప్పుబట్టింది. పజా సంబంధాల అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు తగిన సమాచారం ఇవ్వకపోవడంతో శ్యామ్ అనే వ్యక్తి రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెకండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఇలా 404 కేసులు వేశారు. వీటిలో వాదనలు సమర్పించేందుకు రావాలంటూ శ్యామ్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇన్ని కేసుల విచారణ ఒకే రోజు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ అతను హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కమిషన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 17 వేల కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించేందుకు కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ఎక్కువ అప్పీళ్లు వేసిన పిటిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఒకేసారి ఇన్ని కేసుల్లో పిటిషనర్ ఎలా వాదనలు వినిపిస్తారని ప్రశ్నించారు. నోటీసులను కొట్టివేస్తూ.. పూర్తి వివరాలతో మరోసారి జారీ చేయాలని కమిషన్‌ను ఆదేశించారు.



## మానవత్వం చాటిన టి డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టులు

**గాయపడ్డ జర్నలిస్టుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం**

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 :ఎల్బీనగర్ నియోజకవర్గం త్రినేత్రం పత్రిక లో జర్నలిస్టుగా పనిచేస్తున్న బసవోజు నాగేశ్వర చారి అకస్మాత్తుగా ఆక్సిడెంట్ గురై ఎడమ కాలు విరిగిన విషయం తెలుసుకొని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలోఎల్బీనగర్ నియోజకవర్గం జర్నలిస్టులతో కలిసి వనస్థలిపురం రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వరుని పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, త్వరగా కోలుకోవాలని కోరారు.

## విశాఖలో హైదరాబాద్ విమానం అత్యవసర ల్యాండింగ్

గోపాలపట్నం: విశాఖలో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. విశాఖ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి వెనక్కి వచ్చి అత్యవసర ల్యాండింగ్ అయింది. గురువారం మధ్యాహ్నం 2.38 గంటలకు విశాఖ నుంచి బయలుదేరిన విమానాన్ని పక్షి ఢీకొట్టడంతో రెండో ఇంజిన్లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో పైలెట్లు ఎయిర్ ట్రాఫిక్ అధికారులకు సమస్యను 2.47 గంటలకు తెలిపారు. స్పందించిన ఎయిర్‌పోర్టు అధికారులు విమానం సురక్షిత ల్యాండింగ్‌కు ఏర్పాట్లు చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, విమానంలో 103 మంది ప్రయాణీకులు ఉన్నారని, కొందరు ప్రత్యామ్నాయ విమానాల్లో వెళ్లగా, మరికొందరు ప్రయాణం రద్దు చేసుకున్నారని విమానాశ్రయ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఎన్.పురుషోత్తం తెలిపారు.

## ఉత్తరాఖండ్‌లో వరద బీభత్సం..పలు గ్రామాలు జలమయం

ఉత్తరాఖండ్‌ను గురువారం మరోసారి వరద బీభత్సం దెబ్బతీసింది. ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలోని గోపేశ్వర్ ప్రాంతంలో భారీ కుండపోత వర్షాలు తరువాత కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. 11 మంది గల్లంతు అయ్యారని అధికార వర్గాలు తెలిపాయి.జిల్లాలోని నాలుగు గ్రామాల వర్షాల ధాటికి భీతిల్లాయి. ఎక్కడ చూసినా చెట్లు విరిగిపడటం, ఇళ్లు కూలిపోవడం, ఇళ్లపై కొండచరియలు కూలడంతో జనజీవితం అస్థవ్యవస్థం అయింది. కుంటారీ గ్రామంలో ఓ వ్యక్తి శవాన్ని అక్కడి చెత్తాచెదారంలో కనుగొన్నారు. ఇద్దరు మహిళలు, ఓ బాలుడిని అతి కష్టం మీద రక్షించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు రాష్ట్ర అత్యయిక పరిస్థితులు నిర్వహణ కేంద్రం అధికారులు డెహ్రాడూన్‌లో తెలిపారు. మృతుడిని 42 సంవత్సరాల నరేంద్ర సింగ్‌గా గుర్తించారు. కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 14 మంది గల్లంతు అయినట్లు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్‌లో తెలిపారు. వారి జాడ తెలుసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. గ్రామాలలో అనేక ఇళ్లు కుప్పకూలడం, పశువుల కొట్టాలు ధ్వంసం కావడం జరిగింది. డెహ్రాడూన్ పరిసర ప్రాంతాలలో రెండు రోజులుగా కుండపోత వానలు కురుస్తూ ఉండటంతో జనజీవితం స్తంభించింది.





## 13వ, వార్డులలో పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి 18,వ వార్డులో పైలాన్ పార్క్ నీ సందర్శించారు. పార్కులో తిరుగుతూ యోగ పరికరాలు పరిశీలించారు.ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా మొక్కలు పెంచాలని కమిషనర్ వర్కర్లకి ఆదేశించడం జరిగినది. పిచ్చి మొక్కలు తొలగించి పార్క్ పరిశుభ్రతతో ఉంచాలని అన్నారు. 19,వ వార్డులో ఊర చెరువు కట్టపై పూల మొక్కలు నాటించడం జరుగుతున్నది.మొక్కలు నాటే పనులు పర్యవేక్షించారు. చెరువు చుట్టూరా పచ్చని చెట్లు పెంచాలని అన్నారు.13,వ వార్డులో వెంకటరమణ కాలనీ పరిశీలించారు. డ్రైనేజీ రోడ్డు మరమ్మతులు చేపట్టుటకై సంబంధించిన అధికారులతో మాట్లాడారు. కాలనీ పరిశుభ్రత గురించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడారు కాలనీ వాసులతో వార్డు సమస్యల పై వివరించారు. వెంకటరమణ కాలనీ వాసుల ఫిర్యాదుల మేరకు కాలనీని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కుమార్, రాఘవ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, కాలనీ ప్రజలు స్వామి,నందగిరి పరమేశ్, మహేష్, షేక్ జానిమియ తదితరులు పాల్గొన్నారు..




## డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే భారీ జరీనామాతో పాటు, జైలు శిక్ష

మిర్యాలగూడ సెప్టెంబర్ 18:- (వార్తమిర్రర్) : మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య హెచ్చరించారు. డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు గత కొద్ది రోజులుగా డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గురువారం తెలిపారు. ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాల డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి మద్యం తాగినట్లు రుజువయితే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.రాంబాబు పాల్గొన్నారు.

## రెక్కీ నిర్వహించి విద్యుత్ మోటర్ దొంగతనాలు.... మల్యాలలో వరుస మోటార్ దొంగతనాలు

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (సెప్టెంబర్ 18): మల్యాల మండల పోలీస్ స్టేషన్ సమీప పరిధిలో విద్యుత్ మోటర్ చోరీ చేసిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మల్యాల మండల కేంద్రంలో కొత్తపేట ప్రాంతానికి చెందిన పోతరాజు బక్కయ్య రైతుకు చెందిన వ్యవసాయ మోటార్ ను పగటిపూట రెక్కి నిర్వహించి నిన్న రాత్రి బ్లాక్ కలర్ పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటారుని చోరీ చేసినారు. గత ఎనిమిది నెలల్లో ఇదే రైతుకు చెందిన మూడు విద్యుత్ మోటర్లు చోరీకి గురి అయినాయి. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో రైతు పోతరాజు బక్కయ్య తన పొలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నాడు. ఈ చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు నమోదు అవ్వడంతో రైతు పోతరాజు బక్కయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**వరుస మోటార్ దొంగతనాలతో రైతుల ఆందోళన...**

మల్యాల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం కోటే రాజన్న కు వ్యవసాయ మోటార్ ను కూడా చోరీ చేసినారు. గత ఆరు నెలల్లో దాదాపు పది మంది రైతులకు చెందిన పన్నెండు వ్యవసాయ మోటార్లు చోరీకి గురి అయినాయి. దీంతో బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.సంబంధిత పోలీస్ అధికారులు నిఘా ఏర్పాటుచేసి నిందితులను అదుపులోకి తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## గొర్రెల నట్టల నివారణ మందులు ఇవ్వాలి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 : గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి సమస్యల పై వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బండారు నరసింహ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం మాట్లాడుతూ గొర్రెల నట్టల నివారణ మందులు గత రెండున్నర సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. దీనితో జీవాల పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన నటల మందులు సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వక పోవడంతో పెంపకం దారులు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించి వేలాది రూపాయలతొ మందులను కొలుగోలు చేసి తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని కోరారు అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో పశు సమర్ధక శాఖ ఏడి కార్యాలయాన్ని ప్రారంభించాలని గొర్రెలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్ల మేకల పెంపకం దానికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల బ్రహ్మకుందారుల సంఘం మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య, ఐలయ్య, మండల సహాయ కార్యదర్శి గజ్జి పాండు,అడిగే బీరప్ప, జంగయ్య, వెంకటేష్,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు

# లింగం వారి గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ సేవా ఫౌండేషన్ చేయూత.

### స్కూల్ పిల్లలకి భోజనం ప్లేట్స్, నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగం వారి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం విద్యార్థిని విద్యార్థులకు స్ సేవా ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఫౌండేషన్ ఫౌండర్ ఎం ఏ బైగ్ మరియు శ్రీనివాస్ గార్ల చేతులు పిల్లలకు భోజనం ప్లేట్స్,నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు, ఎరేజర్లు, ఆట వస్తువులు, డిక్షనరీ తదితర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది అలాగే వారు మాట్లాడుతూ మాతృభాష మమకారం మర్చిపోకుండా దానికి తోడు ఇంగ్లీష్ కూడా అనార్గళంగా నేర్చుకోండి పై చదువులకు వెళ్లాలన్న కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగాలన్న ఉద్యోగ రీత్యా కూడా ఎంతో అవసరం ఎందుకంటే రేపటి తరానికి ఇంగ్లీషు అనేది జీవితంతో ముడిపడి ఉంది అందుకే మేము ఇచ్చిన స్టేషనరీ సామాగ్రిఉపయోగించుకుంటూ చక్కగా చదువుకోవాలని స్టేషనరీ పరంగా ఏ అవసరం ఉన్నా అందిస్తామని అన్నారు ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ మా స్కూల్ పిల్లలకి చదువుకు అవసరమైన స్టేషనరీ సామాగ్రి ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న మా స్కూల్ పిల్లలకి అవసరమైన మెటీరియల్ అందించినందుకు చాలా సంతోషం అన్నారు సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ ఉన్న ఊరిని కన్నతల్లిని ఎప్పటికీ మర్చిపోవద్దు అందులో భాగంగా నా వంతు మాట సహాయంగా మన స్కూల్ పిల్లలకి ఎప్పటికీ అందుబాటులో ఉంటానని బాగా చదువుకొని రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శశికళ, సూపర్వైజర్ నిర్మల, కత్తుల నరసింహ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ గారిని కలిసిన గణం నర్సింహ్మా కురుమ

### అక్టోబర్ 3న జరిగే దసరా “అలాయ్ బలాయి” కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందానికి ఆహ్వానం పలికిన దత్తాత్రేయ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోహర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారిని హైదరాబాద్ రామ్ నగర్ లో అయిన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సన్మానం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ. ఈ నెల అక్టోబర్ 3 న జరిగే దసర అలయ్ బలయ్ కి హాజరు కావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని ప్రత్యేకంగా ఆహ్వానించిన బండారు దత్తాత్రేయదసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న ‘అలయ్ బలయ్’ కార్యక్రమం నేపథ్యంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దత్తన్నను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కురుమ,గణం గిరిప్రసాద్ కురుమ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు గూడూరు భాస్కర్ మేరు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు సిద్ధాంతం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ నవరాత్రి ఉత్సవం 40 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రాధాన్యతగా తెలంగాణ రాష్ట్రంలో జరుపుకోవడం మన ఆనవాయితీ అని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్, కార్యదర్శి పి త్రిమూర్తులు, ఖజాంచి, శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి సత్యవాణి గారు, ట్రాస్మా అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ...



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎమ్ఈఓ (MEO) వెంకటయ్య , కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ , మరియు శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన చేసి , ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి లోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని,నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు గాంధీ తెలియచేసారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని, మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంచేవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం అందర్ని చిరునవ్వుతో పలకరించే తత్వం. కల్మషం లేని వ్యక్తి చెరగనిచిరునవ్వు చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారుకప్పాటి పాండురంగా రెడ్డి వెంట సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఉన్నారు



## ఓయూ లో మాదిగలకు - మెగా సన్మానం పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 ...సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ 2వ వార్షికోత్సవం సందర్భంగా మాదిగలకు – మెగా సన్మానం కార్యక్ర%శీ% పోస్టర్ ని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణ లో విద్యార్ది నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ టి ఎస్ ఎ వ్యవస్థక అధ్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాట ఫలిత ఎస్సీ వర్గీకరణ “సామాజిక న్యాయ సాధకులైన” మాదిగలకు సన్మానలి కార్యక్రమాన్ని ఎర్పాటు చేశామని మాదిగల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక రంగాల భవిష్యత్ దశ – దిశ ను నిర్ణయించే విధంగా సదస్సు నిర్వహిస్తామన్నారు. మట్టి పాదాలు గా కదిలి, జ్ఞాన గొంతుకలై నిలిచి,హక్కుల యుద్ధం చేసి,ప్రజాస్వామ్య(మాదిగ)తత్వాన్ని ప్రపంచానికి చాటడం లో ఎందరో త్యాగశీలులైన మాదిగ ముద్దు బిడ్డల ఎత్తిన పిడికిలిని ముద్దాడే సన్మాన అవకాశం ఉస్మానియా గడ్డ కు ఇవ్వాలని ఉస్మానియా విద్యార్థులుగా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ వాదాన్ని నిలబెట్టడానికి వివక్షకు వ్యతిరేకంగా మాదిగ గా పేరు చెప్పుకొని ఆత్మగౌరవాన్ని చాటిన మాదిగ బిడ్డలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్ది నాయకులు సందీప్,శ్రీకాంత్, క్రాంతి,శ్రీశైలం,సతీష్,అంజి, చంద్ర అనిల్ గోపి,గోపాల్ ,మహేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో బాలింగ్ గౌతమ్ గౌడ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హఫిజ్ పెట్ 109 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రంజిత్ రెడ్డి నివాసంలో వారిచే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి భారీ గజమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్, సయ్యద్ సాదిక్, రాము, డోనాల్డ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :సేవా పక్షంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను గురువారం నాడు సేవా పక్షంలో భాగంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు , రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి , రంగారెడ్డి జిల్ల బీజేపీ ఉపాధ్యక్షులు గంగల రాధ కృష్ణ యాదవ్ ,కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి , బీజేపీ సీనియర్ నాయకులు రాజు ,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు గుమ్మడి సాయి సుకుమార్ పటేల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్, హాఫిజ్ పేట్ అధ్యక్షుడు కైట్లాపూర్ జితేందర్,డివిజన్ సీనియర్ నాయకులు, మోహిత్ దుత్త, సంతోష్, మాణిక్ దత్త, రాహుల్, సురేష్, ప్రశాంత్, శ్రీకాంత్, అనిల్ కుమార్ పటేల్, ధ్రువ, మహిళా మోర్చా నాయకురాలు వినీత సింగ్ పాల్గొన్నారు.



## మెట్టుగూడ దూద్ బావి వద్ద కూలిపోయిన గోడకు మరమ్మతులు పనులు చేయించిన దేవుడు కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 : ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాలకు మెట్టుగూడ డివిజన్ పరిధిలోని దూద్ బావి బస్తీలో పలు జిహెచ్ఎంసి ప్రహరీ గోడలు, పార్కు గోడలు, మ్యాన్ హెూళ్లు కూలిపోయాయి. మెట్టుగూడ నుంచి దూద్ బావి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయమై రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి ప్రజలు గురవుతున్నారు. ఈ క్రమంలో గురువారం బిజెపి సీనియర్ నాయకులు దేవుడు కుమార్ తన సొంత ఖర్చులతో దూద్ బావి వద్ద మరమత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు గుంతల మాయమైన రోడ్లను జిహెచ్ఎంసి చొరవ తీసుకొని మరమ్మతు చేయించాలని కోరారు. దూద్ బావి వద్ద వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో గతంలో ఓ మహిళ మృతి చెందారని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు స్తంభాలు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో సిమెంటు విద్యుత్తు పోళ్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమాజీ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాజీ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి నివాసానికి వెళ్లి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# శ్రీశైలం ఆవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుకు నిధులు మంజూరు

### 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులు మంజూరు

### కేంద్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి, గంగాపురం కిషన్ రెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.



# అడ్డగుట్ట డివిజన్లో స్వచ్ఛభారత్ పేరుతో రోడ్లను శుభ్రం చేసిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18... నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 15 రోజులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం లో అడ్డగుట్ట డివిజన్ డివిజన్ బిజెపి అధ్యక్షురాలు సౌజన్య ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల సంపత్,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కుమారస్వామి, స్వచ్ఛభారత్ కార్యక్రమం ఇంచార్జి నాగభూషణం రెడ్డి, కన్నాభిరామ్, వీరేశం, కలఅక్క, శ్రీధర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన బడంగ్పేట్ మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసం సమర్ధవంతంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

### ఐసీడీఎస్ పిఓ రేఖల మమత

మిర్యాలగూడ సెప్టెంబర్ 18:- (వార్త మిర్రర్) పోషణ మాసం కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సమర్ధవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పీఓ మమత ఆధ్వర్యంలో మండల పరిషత్ మీటింగ్ హాలులో 3 రోజుల పోషన్ భీ - పడాయి భీ శిక్షణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించుకొని గురువారం ముగించారు. ఈ సందర్భంగా సీడీపీఓ, సూపర్వైజర్లు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ టీచర్ దివ్యాంగుల పిల్లలను గుర్తించడం, వారి సంరక్షణ గురించి అంగన్వాడీ టీచర్స్ తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన, గృహ సందర్శనల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్దేశించబడిన థీమ్స్, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీఓ మమత టీచర్స్ కి తెలిపారు. అదేవిధంగా పోషణ మాసం ప్రారంభోత్సవ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞను నిర్వహించి, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు వివరించారు.కార్యక్రమంలోసూపర్వైజర్లు రాధిక, వాణి, లీలాకుమారి, నజీమాబేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా పెరియార్ 146వ జయంతి వేడుకలు

### పెరియార్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి : ప్రొ. కంచ ఐలయ్య



సికింద్రాబాద్ వార్త మిర్రర్ సెప్టెంబర్ 18... స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు పెరియార్ 146వ జయంతి మహోత్సవం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్‌లో, డి.బి.ఎస్.ఏ – దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ అధ్యక్షతన ఘనంగా, చారిత్రాత్మకంగా జరిగింది.ఈ సభకు ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ పెరియార్ ఒక వ్యక్తి కాదు, ఒక పుంజుకున్న జ్వాల. ఆయన ఆలోచనలు కేవలం పుస్తకాలలో బంధించబడిన మాటలు కాదు, చరిత్రను కదిలించే శక్తి. కుల గోడలను కూల్చిన ధైర్య స్వరం, మూఢనమ్మకాలపై విసిరిన సవాలు అదే పెరియార్. ఈ జయంతి కేవలం జ్ఞాపకార్థం కాదు, ఇది ఒక ఆశయ సాధన సభ. పెరియార్ చూపిన దారి కుల నిర్మూలన, సమానత్వం, ఆత్మగౌరవం. ఇవే భావితర సమాజానికి మూలస్తంభాలు. ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఆయన బోధనలను గుండెల్లో దాచుకుని ఆచరణలో పెట్టాలి. అదే పెరియార్‌కు మనం అందించే నిజమైన గౌరవం, అదే మన అందరి బాధ్యత. ఆయన కలలు కని చూపిన సమానత్వ సమాజాన్ని నిర్మించే తరం మనమే కావాలి. ఆయన స్ఫూర్తి ఎప్పటికీ మసకబారదు, మన రక్తంలో ప్రవహిస్తూ, మన అడుగులను ముందుకు నడిపిస్తూనే ఉంటుంది అని ,పెరియార్ స్ఫూర్తిని కొనసాగించాలి అని పేర్కొన్నారు.డి.బి.ఎస్.ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. నలిగంటి శరత్ చమార్ మాట్లాడుతూ పెరియార్ చూపిన బాటే మనకు నిజమైన మార్గం. యువతే భవిష్యత్తు. ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం అనే మూడు మూలస్తంభాలు మన సమాజాన్ని నిర్మించనున్నాయి. ఈ జయంతి మహోత్సవం కేవలం ఒక జ్ఞాపకం కాదు, ఇది ఒక నిరంతర ఉద్యమం. పెరియార్ స్ఫూర్తి మన గుండెల్లో వెలుగుతూనే, మన అడుగులు ముందుకు నడిపిస్తూనే ఉంటుంది అని తెలిపారు.ఈ సభలో మేధావులు, ప్రొఫెసర్లు, కవులు, రచయితలు, వాగ్గేయకారులు, సామాజిక ఉద్యమకారులు పాల్గొని తమ విలువైన ఆలోచనలు పంచుకున్నారు. ముఖ్యంగా ప్రో. కంచ ఐలయ్య, పాశం యాదగిరి, డా. అంజయ్య, ప్రొ. ఇందిరా, డా.నలిగంటి శరత్ చమార్ , డి.హరి కృష్ణ, రామంచ భరత్, సురేష్ మహాజన, కరుణాకర్ బహుజన్ లు ప్రసంగించి, పెరియార్ ఆశయాలను మరింత బలంగా విశ్వవ్యాప్తం చేయాలనే దిశగా మార్గదర్శక ప్రసంగాలు చేశారు.ఈ మహోత్సవం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని రగిలించి, పెరియార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే సంకల్పంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ , భీమ్ ద్రమ్ నాయకులు జంగిలి దర్శన్,కసార్ల మధుసూదన్, రజినీకాంత్, వెంకట్, సైదులు, దయాకర్, సందీప్, రాజు, అజయ్, అరవింద్, ప్రదీప్ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ,వివిధ సామాజిక ఉద్యమ కారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనం నాణ్యత లోపం



కల్వకుర్తి సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ భవన0 మంజూరు చేశారు.అప్పట్లో కాంట్రాక్టర్ భవన నిర్మాణం స్లాబ్ వరకు వేయడం జరిగింది.గోడలు నిర్మించే సమయంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవన నమూనాను మార్చడంతో అక్కడి నుండి వేరే చోటికి గ్రామపంచాయతీ భవనాన్ని మార్చి గ్రామంలో హనుమాన్ దేవాలయం పక్కన నిర్మించారు.అప్పటి నుండి పాత గ్రామ పంచాయతీ భవనం కొరకు నిర్మించిన భవనం స్లాబ్ వరకు నిర్మించి అప్పటి కాంట్రాక్టర్ వదిలేయడంతో అప్పుడ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి చెంది టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టిఆర్ఎస్ ప్రభుత్వం రావడంతో భవన నిర్మాణం చేపట్టి వదిలేసిన భవనానికి జీడిపల్లి గ్రామ కమ్యూనిటీ భవనముగా తీర్మానం చేసి అప్పటి గ్రామ పంచాయతీదారులు కాంట్రాక్టర్ల కు బాధ్యతలు అప్పజెప్పారు.భవనం పునర్నిర్మానం చేపట్టినప్పటి నుంచి నేటి వరకు పనులు నత్త నడకని కొనసాగుతూ నాణ్యత ప్రామాణాలు ఏమాత్రం ఉండటం లేదని విమర్శలు వెలివెత్తుతున్నాయి.అయినా పనులు మాత్రం సాగలేదు. కాంట్రాక్టర్ బిల్లు రాలేదనే కారణంతో నేటికి భవన నిర్మాణం నత్త నడకన కొనసాగుతుంది.అయితే కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. గోడలకు నీరు పోయకుండా నిర్లక్ష్యం గోడలకు నీరు అందించకుండా క్యూరింగ్ కాకపోవడంతో భవిష్యత్తులో గోడలకు నెర్రెలు వచ్చి శిథిలావస్థకి చేరుకునే ప్రమాదం ఉంటుంది. లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న భవనం కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రజాధనం వృధా అవుతుందని పలు విమర్శలు వెళ్లిపోతున్నాయి. ఈ భవన నిర్మాణం పై నిర్లక్ష్యం వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తమ ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు.

# మధ్యలో ఆగిపోయిన బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయండి

### గుడి భూముల్లో కాంగ్రెస్ కార్యాలయాలు

### కాంగ్రెస్ ప్రభుత్వం పై ఓపెన్ ఛాలెంజ్ విసిరిన రామకృష్ణారెడ్డి





వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి నాయకులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఓపెన్ సవాల్ విసిరారు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలుఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంటే కడుపు మంటతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే %-%కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం కడుపుమంటప్రజల సమస్యలు మరిచి, ఏదో ఒక సాకు పెట్టి నిన్న చేసిన నిరసన అసలు హడావుడి నటన ఫేక్ షో తప్ప మరేమీ కాదు.కాంగ్రెస్ కార్యకర్తలకు స్పష్టంగా చెబుతున్నానుమీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే%ొా%మధ్యలో ఆగిపోయిన బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయించండి.కలుషితమైన పాఠశాల అండర్‌గ్రౌండ్ నీటి సమస్యను పరిష్కరించండి.సుల్తాన్పూర్ గ్రామంలో హిందువుల ఇళ్ల మధ్య నడుస్తున్న మదర్సా గురించి మాట్లాడే దమ్ము ఉందా?ఆరు సంవత్సరాలుగా బస్సు రాని సుల్తాన్పూర్ గ్రామానికి బస్సు రాలేదు ఒక్కసారైనా ఆలోచించారా .బాలాపూర్ మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి, గుడి భూముల్లో కాంగ్రెస్ కార్యాలయాలు పెట్టుకున్న కాంగ్రెస్ పెద్ద నాయకులు అనేక కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి కష్టాలు, రోడ్ల దయనీయ పరిస్థితి %-% ఇవి చూసే శక్తి లేదా?వీటిపై మీరు ఎప్పుడైనా గొంతు విప్పారా?లేదు.మీకు ప్రజలంటే పట్టింపు లేదు. సమస్యలంటే ఆరాటం లేదు.మీకు తెలిసింది ఒక్కటే %-% ఫోటో ఫోజులు, నకిలీ నిరసనలు, మోడీ అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు

### ఆర్భాటాలకు ఆరంభాల కోసం కాకుండా నియోజకవర్గ రైతుల యూరియా కోసం

# 2 కోట్ల చెక్కు సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18:-( వార్త మిర్రర్) రైతుకు యూరియా సేవాస్త్రం ఎమ్మెల్యే అయిన బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మదిలో వినూత్న ఆలోచన చోటుకుంది. రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు గమనంలోకి తీసుకుని సమాలోచన చేసి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 2 కోట్ల రూపాయల చెక్కును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబసభ్యులు గురువారం హైదరాబాద్ లో కలిసి అందజేశారు. రూ.2 కోట్లు తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని సిఎం కు విజ్ఞప్తి చేశారు.2 లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని కోరిన ఎమ్మెల్యే గత ఆగస్టు 10న గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎమ్మెల్యే కుమారుడు సాయిప్రసన్న వివాహం జరిగింది.మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని భావించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ రిసెప్షన్ ను రద్దు చేసుకొని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు నిర్ణయించుకుని ముందుకు వచ్చారు. మంచి నిర్ణయమని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, నూతన దంపతులు సాయి ప్రసన్న కుమార్ రెడ్డి, వెన్నెల లున్నారు. అదేవిధంగా హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రైతుల కోసం రూ.2 కోట్లు రూపాయలు ఇవ్వడంపై అభినంధించిన డిప్యూటీ సిఎం విక్రమార్క మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకుండా వెదురు పరికరాలను వాడాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్,





మిర్యాలగూడ ,సెప్టెంబర్ 18:- (వార్త మిర్రర్) ప్లాస్టిక్ నియంత్రణకు ప్రాత్యామ్నా యంగా వెదురు వస్తువులను వాడి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ అన్నారు మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ వాడలో మిర్యాలగూడ మెదరు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్, శంకర్ నాయక్ వెదురు వస్తువుల ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మెదరి కుల వృత్తి అనేది ఒక సామజిక బాధ్యత లాంటిదని అన్నారు. వెదురు వస్తువులు తయారు చేస్తూ పర్యావరణ రక్షణకు తొడపాడుతున్నారన్నారు. మనం కూడా పర్యావరణ రక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వెదురు వస్తువులను వాడుతూ మేధరిలకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# రాయికల్‌లో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ మాట్లాడుతూ..... ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మేదరులు(మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ–ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు



నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య,రాజేశం, చంద నర్సయ్య,ఆశాలు, మల్లయ్య,ప్రతాప్, కనికరం స్వామి,సాయిలు,రాజేశం, శేగంటి శేఖర్,గోపి,రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత పాటించాలి

ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలి... ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 18... ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత పాటించాలని, అదేవిధంగా గతంలో జరిగిన అక్రమాలపై వేసినటువంటి ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారం సి ఏ ఎస్( కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం ) ద్వారా ఆయా యూనివర్సిటీలు ప్రొఫెసర్ల పదోన్నతులు చేపట్టుకోవచ్చన్నారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ కుమార్ మొలగారం వైస్ ఛాన్సలర్ గా నియామకమైన తర్వాత మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ల పదోన్నతుల ప్రక్రియ చేపట్టారు. ఈనెల సెప్టెంబర్ 16 నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ నుండి ప్రొఫెసర్ అదేవిధంగా ప్రొఫెసర్ నుండి సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులకు ఇంటర్వ్యూలు ప్రక్రియ కొనసాగుతున్నాయి. కావున వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని గతంలో జరిగిన విధంగా అక్రమాలు జరగకుండా ఎవరైతే నాణ్యమైన పరిశోధనలు చేసి అర్హత ఉంటుందో అట్లాంటి వారికి ఎట్లాంటి పక్షపాత ధోరణి లేకుండా పదోన్నతులు కల్పించాలని వారు అన్నారు. గతంలో జరిగిన మాదిరిగా పదోన్నతులు అక్రమాలు జరిగితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యను ప్రక్షాళన



చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారు కానీ ఉస్మానియా యూనివర్సిటీలో గత వీసి హయంలో ప్రొఫెసర్ల పదోన్నతులలో జరిగిన అక్రమాలపై నిగ్గు తెల్చడానికి వేసినటువంటి ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టుని అధికారంలోకి వచ్చి సుమారుగా రెండు సంవత్సరాలు కావస్తున్న రిపోర్టుని బహిర్గత రాచకపోవడం శోచనీయం అని వారి అన్నారు. కావున వెంటనే కమిటీ రిపోర్టుని బహిర్గత పరచాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని లేకపోతే యూనివర్సిటీకి వివిధ పరిశోధన సంస్థల నుంచి వచ్చే రీసెర్చ్ గ్రాంట్స్ కోల్పోయే ప్రమాదం ఉంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశ్వన్, రమేష్,సుమన్, హరీష్ లు పాల్గొన్నారు.

# నాగమణి చేసిన ఆరోపణలు అవాస్తవం

### రిజిస్ట్రేషన్ విషయంలో గ్రామ కార్యదర్శి కి సంబంధం లేదు

### ఎంపీడీఓ,ఎంపీఓలకు వాంగ్మూలం

మిర్యాలగూడ , సెప్టెంబర్ :-18 (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలోని నా ఇంటి స్థలం గ్రామపంచాయతీ రికార్డులు నమోదైన విషయంలో నాగమణి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఉట్కూరి అరుణ అన్నారు. గురువారం విచారణ అధికారి అయిన ఎంపీఓ మాతంగి రమేష్ కు వాంగ్మూల పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి స్థలం వివాదం గత 3 సంవత్సరాలుగా నడుస్తున్నదని ఈ విషయం కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీ రికార్డులు పేరు నమోదు చేసిన విషయంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి ప్రమేయం ఉందని నాగమణి ఆరోపణ చేయడం సరైనది కాదని చెప్పారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శి గాయత్రికి ఎలాంటి సంబంధం లేదన్నారు. గాయత్రి అవంతిపురం గ్రామ కార్యదర్శిగా రాక ముందే రికార్డులో పేరు నమోదయిందని స్పష్టం చేశారు. ఈ విషయంపై అధికారులు విచారించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ శర్మ, ఎంపీఓ రమేష్ లకు ఈ విషయంపై వినతి పత్రాలనుఉట్కూరి అరుణ అందజేశారు.



# ఆయిల్ బాల్స్ తో.. దోమల నివారణ

### వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు

### వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు. గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట, వీరాపూర్, క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు, కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే



నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు,అధికారులు, పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్, పుర్రె శ్రీధర్, మచ్చ శేఖర్, వాసం రాజేందర్, మోసరపు సంతోష్, రాంచంద్రం, కొండవత్తిని శ్రీధర్, తుంపేట రాజేష్, రాంబాబు, నాయిని మహేష్, రమణ, చిలివేరి దేవరాజం, కడార్ల శ్రీనివాస్, సామల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకొండలో ప్రపంచ వెదురు దినోత్సవం

### మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో వెదురు దినోత్సవ వేడుకలు

### మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి



దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా వెదురుతో అలంకరించిన వస్తువులను వారు తయారు చేసిన వివిధ రకాల అల్లికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ వెదురుతో అల్లికలు చాలా ఉపయోగకరంగా ఉండేవని ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉండడంతో వీటి ఆదరణ తగ్గిందని వారన్నారు. పర్యావరణానికి ఎటువంటి ఆటకు కలిగించకుండా వెదురు అల్లికలు ఎంత దోహదపడతాయని ఆయన అన్నారు. అనంతరం దేవరకొండ మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు కొన్ని డిమాండ్లను వినతి పత్రం ద్వారా ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు



ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్యవసరాలవలే వెదురు వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటివి తయారు చేసే కార్మికులను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. అంతేకాకుండా పట్టణంలోమేదరి సంఘ భవనమును వెనుక గల ఖాళీస్థలముతో కలిపి పునఃనిర్మాణం కొరకు రూ.10 లక్షల రూపాయలు కేటాయించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని పారిశ్రామిక రంగాల్లో లోన్లు వృత్తి రీత్య వాహనాలు మంజూరు చేయాలి అని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి వెదురు మొక్కలను నాటుకునేందుకు భూమిని మంజూరు చేయాలి అని మేదరి జాతిని ఎస్టీ జాబితాలో చేర్చవలెనని అసెంబ్లీలో చర్చించగలనీవిద్యార్థులకు ఉన్నత విద్యా కొరకు తగిన సదుపాయాలు ఏర్పాటు చేయగలనీ వారి ప్రధాన డిమాండ్లను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ప్రచార కార్యదర్శి జోర్రీగల రామకృష్ణ జిల్లా మహిళా అధ్యక్షురాలు జోర్రీగల విజయలక్ష్మి దేవరకొండ పట్టణ మేదర మహేంద్ర సంఘం సభ్యులు బొమ్మిడి వెంకటయ్య యలమల శ్రీనివాసులు యలమల శ్రీధర్ యలమల కృష్ణ శేఖర్ రెడ్డి కోటీశ్వరరావు బొమ్మరి శ్రీనివాసులు శంకర్ చంద్రశేఖర్ వినయ్ యనమల గోపీచంద్ సాయి కృష్ణ దేవేందర్ యాదయ్య వేమందర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధానోఉపాద్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పిడి క్రిష్ణ ప్రసాద్, ఉపాద్యాయులు, గ్రామ పెద్దలు,నాయకులు అభినందించారు.





## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రి, గిరిజన బాలికల మినీ గురుకుల హాస్టల్ సందర్శన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18 : బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ అద్వర్యంలో నేడు రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్ మా భూమి రథ యాత్ర లో బాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఒడ్డెలింగపూర్ లోని ప్రభుత్వ ఆస్పత్రి అండ్ గిరిజన బాలికల మినీ గురుకుల హాస్టల్ ను సందర్శించి సమస్యల ను గుర్తించడం జరిగింది. పిల్లలకు క్లాస్ రూమ్స్ మరియు డార్మెట్స్ లో సరైన వెంటిలేషన్ లేకపోవడం డార్మెట్స్ లోకి వర్షం వచ్చినప్పుడు వాటర్ రావడం లాంటి సమస్యలను గుర్తించడం ,ఆసుపత్రి లో 74 వేల ప్రజలకి కేవలం 4 పడకల ఆసుపత్రి స్టాఫ్ సరిపోకాపోవడం చికిత్స ఆలస్యం అవ్వడం కష్టంగా మారింది. ఈ విధమైన సమస్యని గుర్తించడం జరిగింది. చివర్లో పిల్లలతో మాట్లాడి భారత రాజ్యాంగ పీఠిక ను చదివించడం జరిగింది. జిల్లా కన్వీనర్ మనాల కిషన్, జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్, శ్రీనివాస్, శివ, అశ్రఫ్ జీవన్, స్వామి రామ్, లక్ష్మణ్ మరియు స్థానిక జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఎంబారి పవన్ కళ్యాణ్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో మాజీ –ఉప సర్పంచ్ ఎంబారి రమేష్ కుమారుడు ఎంబారి పవన్ కళ్యాణ్ నవోదయ లో ఫుడ్ సూపర్ వైజర్ జాబ్ (సెంట్రల్ గవర్నమెంట్ )సాధించారు. ఈ సందర్భంగా ఎంబారి పవన్ కళ్యాణ్ ను మున్నూరు కాపు కుల బాంధవుల ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు పెద్దలు మాట్లాడుతూ ఎంబారి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మా మున్నూరు కాపు కులానికే కాకుండా, అల్లీపూర్ గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాపు కుల పెద్దామానుసులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కెటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 18:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ శ్రేణులు గురువారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల, రైతుల కష్టాలు బిఎల్ఆర్ కు తెలుసని అందుకే రైతులకు ఉచిత యూరియా అందించేందుకు రూ. 2కోట్ల చెక్కును సిఎం ఇచ్చారని అవాకులు చవాకులు మానుకోవాలని కెటీఆర్ కు హితావు చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.